Regd. No. HNL. 18

8.10.1993 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 64, సంచిక: 41, విడిప్రతి: రు. 2.00 లు

కలర్ ఆటో జెరాక్స్

శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్

రాధా థియేటర్ ఎదురుగా

నెల్లూరు. ఫోన్: 23649

లామినేషన్ సౌకర్యం కలదు

జమీన్‌రైతు

జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి, స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

# పోటీ వర్గాలతో తలపోటు

ప్రత్యర్థుల జిల్లాల్లో పోటీ గ్రూపులను ఏర్పాటు చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకున్న ముఖ్యమంత్రి మాస్టర్ ప్లాన్ తిరగబడింది. ప్రత్యర్థి వర్గాల మాట ఎలా వున్నా తాను ఏర్పాటు చేసిన పోటీ వర్గాలతోనే ముఖ్యమంత్రికి తలనొప్పి ఎక్కువైంది. ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో సీనియర్లయిన శ్రీ జలగం వెంగళ రావు, శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి వంటి వారిని కాదనుకొని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి, ద్రోణంరాజు సత్యనారాయణలను దగ్గరకు తీసి వారి మద్దతు దారులకు మంత్రి పదవులిచ్చారు. అయితే వై.ఎస్., ద్రోణంలు విస్తరణ తర్వాత ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా తయారయ్యారు. ఊహించని ఈ పరిణామం ముఖ్యమంత్రిని ఇబ్బందుల్లో పడవేసింది. వ్రతం చెడ్డా

## దగ్గరకు తీసిన వారు ద్రోహం చేశారు-
## చెంతనున్న వారు దూరమౌతున్నారు!

ఫలితం దక్కుతుం దనుకున్న ముఖ్యమంత్రికి ఆశాభంగమైంది. ఒక వైపు సీనియర్లతో కయ్యం పెట్టుకొని, మరో పక్క వై.ఎస్. వంటి వారిని కలుపుక రాలేక ముఖ్యమంత్రి విచిత్రమైన పరిస్థితుల్లో చిక్కుకున్నారు. ముఖ్యమంత్రి అనుకున్న దొకటైతే అవుతున్నది మరోలా వుంది. విస్తరణకు ముందు వై.ఎస్.తో చేసుకున్న రాజీ ఒప్పందం మేరకు ఎన్నికలయ్యే వరకు వై.ఎస్. నోరు విప్పకూడదట. అయితే వై.ఎస్. మాత్రం ఇందుకు భిన్నంగా తనదైన ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం పై. ముఖ్యమంత్రి వైఖరి పై విమర్శలు చేస్తున్నాడు. రాష్ట్రంలో కోట్ల మార్కు ప్రభుత్వం వల్ల జరిగిందేమీ లేదని. గత ముఖ్యమంత్రులకు (చెన్నారెడ్డి, జనార్ధన రెడ్డి) విజయ భాస్కర రెడ్డికి మధ్య పెద్ద తేడా ఏమీలేదని వై.ఎస్. పత్రికలకెక్కాడు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా యాత్రలు జరిపి కోట్ల వారి ప్రభుత్వాన్ని ఎండగట్టె కార్యక్రమం కూడా చేపట్టాడు. అసలు తన కోపానికి ముఖ్యమంత్రి చిల్లర రాజకీయం కారణమని వై.ఎస్. తన సన్నిహితులతో అంటున్నారట. అక్టోబర్ 2 తేది గాంధీ జయంతి సందర్భంగా అనంతపూర్‌లో సద్భావనా యాత్ర పెట్టుకుంటే ముఖ్యమంత్రి తన కొంపేదో మునిగి పోతుందని భయపడి, ఆ సదస్సుకు రావల్సి వున్న కేంద్రమంత్రి రాజేష్ పైలట్, లోకసభ సభ్యుడు చొక్కారావును రాకుండా అడ్డుకున్నాడని వై.ఎస్. భావిస్తున్నారట. అంతే కాకుండా తన కోటాలో మంత్రి పదవి పొందిన

కొరవ 10 పేజీలో

రత్నం

కోచింగ్ సెంటర్

14/46 A, హరనాథపురం, నెల్లూరు-524 003

ఫోన్ : 25473 & 23602

మెడికల్ / ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష '94 - రెండవ బ్యాచ్ 1.11.93 నుండి ప్రారంభం.

* ఇంగ్లీషు, తెలుగు మీడియాలో అత్యుత్తమ శిక్షణ.
* సీటు కావలసిన వారు రూ. 1000/- లు డి.డి. లేదా ఎం.ఓ. డైరెక్టరు గారికి పంపి రిజర్వు చేసుకొన వలెను.

* గమనిక: విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా హాస్టలు వసతి.
* డే స్కాలర్సుకు కూడా శిక్షణ యివ్వబడును.
* ఇంటెన్సివ్ కోచింగు కావలసిన వారు డైరెక్టరు గారిని స్వయంగా సంప్రదించవలెను.

కె. పద్మావతీ రత్నం, డైరెక్టరు

భయంకరం... భయానకం. బీభత్సం. ఘోరం. దారుణం వంటి పదాలేవీ ఆ హృదయ విదారక దృశ్యాలువర్ణించడానికి చాలవు. కఠిన కసాయి వాడి బండరాతి గుండె అయినా ఆ విలయాన్ని చూస్తే వేడి తగిలిన వెన్న ముద్దలా కరిగి పోతుంది. గుండెలు చెదిరే, మనసు మూగబోయే ఆ ఘోర కలిని కళ్లతో చూడటం అందరి తరం కాదు. కలికాలం అంతమంటే ఎట్లా వుంటుందో శాంపిల్ చూపించడానికి ప్రకృతి ఈ విధ్వంసాన్ని తలపెట్టిందా అనిపిస్తోంది.

30 తేది అర్ధరాత్రి దాటి తెలవ ఝాము ఘడియలు ప్రవేశించే సమయంలో నిశ్శబ్దంగా, ఏ మాత్రం ముందు హెచ్చరిక లేకుండా జరిగి పోయింది ఘోరం. వేల వేల




భూమాత ఆగ్రహానికి సర్వం కోల్పోయి, బిడ్డలను సూర్య ప్రతాపం నుంచి రక్షించడానికి తన చీరనే గొడుగుగా పట్టిన ఒక అభాగ్య తల్లి దీనస్థితి; ఖిలారీలో చచ్చిన వారే సుఖపడి పోయారు; బ్రతికుండే వారు ఇట్లాజీవచ్ఛవాలుగా జలమటిస్తున్నారు.

వారికి పూరి బయట పొలాలలో గుడారాలు వేసి తాత్కాలికంగా తలదాచుకునే వీలు కల్పించారు. క్షతగాత్రులైన వారికి వీధుల్లో, చెట్ల నీడన వైద్యం చేశారు. బాధితులకు ఎక్కించడానికి రక్తం వేల లీటర్లలో కావలసి వచ్చింది. బొంబాయి నుంచి కూడా డాక్టర్లు వచ్చి సేవలు చేశారు.

కలియుగాంతంలో వచ్చే ప్రళయానికి నమూన అన్నట్లుగా వాటిల్లిన ఈ విలయానికి కారణమేమిటి? ఇందరు బిడ్డలను పొట్టన పెట్టుకునేంత కసాయి తల్లిగా భూమాత ఎందుకు మారింది? ఆమె కడుపులో చెలరేగిన పెనుచిచ్చు ఏమిటి? ఏమో! ఎవరూ కారణం చెప్పలేక పోతున్నారు. భూకంపం కేంద్రీకృతమైన ఉమర్గా, ఖిలారీ

# చూడలేము ఆ ఘోర కలి!

సంవత్సరాలు భూభారం మోసి, మోసి అలిసి పోయిన భూమాత ఒక్కసారిగా వళ్లు విరుచుకున్న దేమోననిపిస్తోంది. తొలి ప్రకంపనం తెలవ ఝాము 3.50 గంటలకు తటస్థించింది. దరవై సెకండ్ల పాటు భూమి దద్దరిల్లి పోయింది. తిరిగి 4.41, 6.24, 6.34, 7.48 గంటలకు భూమి కొద్ది కొద్దిగా కదిలింది. మొదటి కదలికకే మట్టితో కట్టిన ఇళ్లు కుప్పకూలాయి. రిచర్స్ స్కేలు పైన 6.4 గా నమోదైన ఈ ప్రకంపనం ఫలితంగా మహారాష్ట్రలోని లాతూరు, ఉస్మానాబాద్ జిల్లాలలో దాదాపు వంద గ్రామాలు పునాదులతో సహా ఇళ్లు పూగిపోయాయి. ఆ క్షణంలోనే మట్టి కూడా కదలి పెళ్లలు పెళ్లలుగా రాలి పడింది; బండరాళ్లు చెదిరి పోయి రబ్బరు బంతుల వలె ఎగిరి పడ్డాయి. మట్టికి ఆదరువుగా పెట్టిన దూలాలు, చెక్కలు తపమని క్రింద పడ్డాయి. ఇదంతా కనుమూసి తెరిచే లోగానే జరిగి పోయింది. మంచి నిద్ర సమయం కావడంతో ఇళ్లలో వున్న వారు కలమేలుకొని, తలుపులు తీసుకొని, బయటకు పరుగెత్తె తడువు లేదు. ఏమి జరుగుతున్నదో అర్థమయ్యేలోగానే మట్టి గుట్టల క్రింద క్రింద పడి నలిగి కొన ప్రాణంతో కొట్టుక లాడుతున్న వారు, రాళ్ల దెబ్బలకు కాళ్లు చేతులు విరిగి, తలపగిలి రక్తం కారుకుంటూ స్పృహ తప్పి పడిపోయిన వారు, తల్లిదండ్రులను కోల్పోయి దిక్కు తోచక గుక్కపట్టి ఏడ్చే పసిబిడ్డలు, తల్లిపోయి విలపించే తనయులు, పతిని కోల్పోయి కలవర పడుతున్న పతులు, కన్నవారు కళ్ల ముందు శిథిలాల క్రింద ఇరుక్కొని చావుకు దగ్గరౌతుంటే ఏమీ చేయలేక గుండెలు మండేలా ఆక్రోశించే కొడుకులు, ప్రపంచంలోని శోకమంతా అక్కడే మూర్తీభవించి వాలాయి. ఎందరు వచ్చినా ఏమి చేయగలరు? ఒకటా, రెండా - కొన్ని వేల శవాలు. ఎన్నిటినని వెలికి తీస్తారు? ఎట్లా తీస్తారు? వారం రోజులు పట్టింది - అన్నిటినీ మట్టి గుట్టల అడుగు నుంచి బయటకు లాగడానికి; కుళ్లిపోయిన ఆ కళేబరాల దుర్గంధం ఎన్ని మైళ్ల పర్యంతం వ్యాపించిందో చెప్పలేము. బుల్‌డోజర్లు, ప్రొక్లయిన్లు తెచ్చి నిలువు లోతు గుంటలు త్రవ్వి, గుట్టలు గుట్టలుగా శవాలు పూడ్చారు. ఎవరి ఇంటి ముందు వారి శవాలను రాసిగా గ్రామాలు స్వభావ సిద్ధంగా భూప్రకంపన పీడిత ప్రాంతాలే. 1930 నుంచి ఇక్కడ తరచు భూకంపాలు వస్తున్నాయి. రెండేళ్ల నుంచి వాటి తీవ్రత హెచ్చింది. ఈ రెండు గ్రామాలు ఖాళీ చేసి జనం సురక్షిత ప్రాంతాలకు వలస వెళ్లాలన్న ప్రతిపాదనా ఆలోచనలోకి వచ్చింది. కాని కొన్ని తరాల బట్టి ఇళ్లు, పొలాలు, ఆస్తులు పెంచుకున్న వారు ఒక్క పెట్టున ఎక్కడికి తరలి పోగలరు? ఎట్లా వెళ్లగలరు?



...జాలి గార్చు గోడలు



విలయపు జాడల నీడల్లో....

# భూమాత కడుపులో ఏ చిచ్చు రగిలిందో!

క్రిందు మిగ్గై పోయాయి. భూకంపం కేంద్రీకరించిన ఖిలారి పట్టణం చుట్టు ప్రక్కల 50 గ్రామాలు పూర్తిగా నేల మట్టమైనాయి. గట్టి కాంక్రీటుతో నిర్మించిన ఒకటి రెండు భవనాలు తప్ప మరే ఇంటికి కప్పు నిలువలేదు; గోడలు నిలబడలేదు. దురదృష్టమే మిటంటే ఈ గ్రామాలన్నింటిలో 90 శాతం ఇళ్లు పెద్ద పెద్ద బండరాళ్లతో కట్టినవి; వాటి పై కప్పులు కూడా మట్టితో మెత్తినవి. ఆ ఇంటి నిర్మాణం తీరే వారి పాలిట శాపమైంది. ఎప్పుడైతే భూప్రకంపనలకు కూరుకపోయారు. ఊపిరి పీల్చుకొనే అవకాశం లేదు; టన్నుల బరువుండే గుట్టలను తొలగించి బయటపడే అస్కారం కల్గలేదు. నిస్సహాయంగా, దయనీయంగా ఆ శిథిలాల క్రిందనే సమాధి చెందారు పాపమా అభాగ్యులు.

గుండె చెరువయ్యే, హృదయం ద్రవించి పోయే విషాద పరిస్థితి అది. ఈ ఘోర దురంతం ప్రపంచానికి తెలిసి అందరూ పరుగు పరుగున అక్కడికి పోయే సరికి ఏముంది? ఎటు చూసినా జనం హాహాకారాలు. శిథిలాల నట్లు, విశ్వాంతరాళంలోని దయనీయ త్వమంతా అక్కడే కేంద్రీ కరించినట్లు, భూగోళం లోని మానవ జాతి చేసిన పాపాలన్నింటికి అక్కడి వారు శిక్ష అనుభవిస్తున్నట్లు ... మాటలతో చెప్పలేని, భాషతో వర్ణించలేని, మనసుతో అంచనా కట్టలేని దీనస్థితి, దయనీయ పరిస్థితి.

ప్రభుత్వం పరుగులు పెట్టింది; సైన్యం ఉరుకులు పరుగుల మీద వచ్చింది; స్వచ్ఛంద సేవా దళాలు సిరికిం చెప్పనట్లు వచ్చి పెర్చివారి ఇళ్ల కప్పుల నుంచి రాలిన చెక్కలు, దూలాలనే దహనం చేశారు. గ్రామాలకు గ్రామాలే స్మశానాలుగా మారిపోయాయి. ఎక్కడ చూసినా చితిమంటలు భగ్గుమంటూ కన్పించాయి. కరెంట్ కూడా లేని చీకటి రాత్రుల్లో ఆ చితి మంటల వెలుగులోనే సైనికులు తక్కిన శవాలను వెలికి తీసే పనిలో నిమగ్నమైనా రంటే పరిస్థితి ఎంత జుగుప్సాకరమో వూహించుకోవచ్చు.

చావకుండా బ్రతికి వున్న

కేవలం ప్రభుత్వాన్ని నిందించి ప్రయోజనం లేదు. 50,60 గ్రామాలలోని లక్షలాది మంది ప్రజాదనాన్ని తరలించడం ఎవరి తరం? అయితే మహారాష్ట్ర ప్రభుత్వం కాని, నాయకులు కాని కనీసం ఆ ప్రయత్నం చేసివుండినా బాగుండేది. ఆ నిర్లక్ష్యం క్షమించరానిది.

లాతూరు ప్రాంతం ఎందువల్ల భూకంప పీడిత ప్రాంతమైంది? పూనా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ పెష్వే అధ్యయనం ప్రకారం ఖిలారి

కొరవ 7 పేజీలో

# బకింగ్ హాం కాలువకు సమాధి!

## జిల్లా వార్తలు

నెల్లూరు జిల్లా తీర ప్రాంతం భౌగోళిక స్వరూపంలో ఒక భాగంగా మిళితమై పోయిన బకింగ్ హాం కాలువ అదృశ్యమై పోతున్నది. జిల్లాలో తీర గ్రామాల అదృష్టం కొలది సంక్రమించిం దనుకున్న రొయ్యల పెంపకం ఆ గ్రామాల వాతావరణ సమతుల్యాన్ని నాశనం చేస్తున్నది. బకింగ్ కాలువ తీర గ్రామాల జీవనంలో ఒక భాగం. రవాణాకు ఉపయోగ పడక పోయినా, పొలాల నుంచి పారే వెల్లువ నీరు, మురుగు నీరును అది తనలో కలిపేసు కుంటున్నది. సముద్రం నుంచి ఉప్పునీరు భూగర్భం ద్వారా గ్రామాలలోకి ప్రవేశించ కుండా, వ్యవసాయ పంపులు, త్రాగు నీటి బావులు ఉప్పెక్కి పోకుండా నిలువరించేది బకింగ్ హాం కాలువే. కొన్ని వేల పేద గిరిజన, బెస్త కుటుంబాలు ఉప్పు కాలువలో దొరికే చేపలు, రొయ్యలను పట్టుకొని బ్రతుకుతున్నాయి. అటువంటి కాలువను రొయ్యల కంపెనీలు పూడ్చి పారేస్తున్నాయి. కేవలం రాక పోకల సౌకర్యం కోసం మట్టితో పూడ్చి, గ్రావెల్ పరచి రోడ్లు వేసేస్తున్నాయి. నీటి పారుదలకు కనీసం పైపులు కూడా వేయడం లేదు. ఫలితంగా కాలువలోకి సముద్రపు నీరు రావడం ఆగిపోయింది. ఆటుపోట్లు లేవు. కిలో మీటర్ల దూరం ఎండి పోతున్నది. ఇసుక మేటలు పడిపోతున్నది. దీని ఫలితంగా కాలువకు పడమర వుండే పొలాలలోనూ భూగర్భంలో ఉప్పునీరు చేరి పోతున్నాయి. రొయ్యల కంపెనీలు విచక్షణా రహితంగా భూగర్భ జలాన్ని పీల్చి పారేస్తు న్నందువల్ల కూడా మంచి నీటి బావులు ఉప్పు మయమౌ తున్నాయి. చేపల వేట మీద ఆధారపడి బ్రతికే గిరిజనుల నోట్లో మట్టి పడింది. ఈ పరిస్థితినొట్లే కొనసాగిస్తే బకింగ్ హాం కాలువ శాశ్వతంగా అదృశ్యమై పోతుంది. పిడబ్ల్యుడి అధికారు, కలెకరు తక్షణం చొరవ తీసుకొని రొయ్యల కంపెనీల కక్కుర్తిని నివారించాలి. పైపులు లేకుండా రోడ్డు ఏర్పాటును నిషేధించాలి.

### రొయ్యల కంపెనీల కక్కుర్తికి తీరప్రాంతం తీన్నారైపోతూంది!

### నిద్రపోతున్న సిబ్బంది; సాగిపోతున్న స్మగ్లింగ్

రాపూరు దగ్గరున్న మద్దిలమడుగు చెక్‌పోస్టు సిబ్బంది నిద్రపోతున్నారో, లేక లంచాలు తీసుకొని గప్పు చిప్పున వుంటున్నారో తెలియదు గాని ఎర్ర చందనపు దుంగల స్మగ్లింగ్ లారీలు మాత్రం దాని మీదుగా అడ్డు అపు లేకుండా

కొరవ 11 పేజీలో

# తెలుగు బిడ్డకు తమిళ గడ్డ పై ఘన సత్కారం!



ఎన్ఆర్ పేరిట మద్రాసులోని శ్రీ వేణుగోపాల విద్యాలయంలో నిర్మించిన భవనం మొదటి అంతస్తు సుందర దృశ్యం

కేంద్ర ఆర్థిక శాఖ మాజీ జాయింట్ సెక్రటరీ, అసాధారణ ప్రతిభా వంతుడు, స్వర్గీయ టిటి కృష్ణామాచారి ప్రత్యేక ఆదరణ పొందిన మేధావి, తమిళనాడులో పారిశ్రామిక విప్లవానికి నాంది పల్కిన సమర్థుడు, ముప్పయ్యేళ్ల క్రితమే భారతదేశానికి విదేశీ సాంకేతిక పరిజ్ఞానం అవసరం గుర్తించి, ప్రోత్సహించిన మార్గదర్శి, నెల్లూరీయుడు శ్రీ నల్లపరెడ్డి రామరాఘవ రెడ్డి (ఎన్ఆర్) గారిని మద్రాసులోని తెలుగు మహాజన సమాజం ఇటీవల ఘనంగా సన్మానించింది. మరొక మద్రాసు నెల్లూరీయుడు ఏనుగ సీతారామరెడ్డి గారు శ్రీ వేణుగోపాల విద్యాలయంలో ఎన్ఆర్ పేరిట ఒక అంతస్తు భవనం నిర్మింపజేశారు. ఆ సన్మానం ఈ ప్రారంభోత్సవ సంరంభ శుభదృశ్యాలివీ.



తెలుగు మహాజన సమాజం తరపున ఎన్ఆర్‌ను సన్మానిస్తున్న గవర్నర్ డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ప్రక్కన తిలకిస్తున్న అపోలో ఆస్పత్రి అధినేత డాక్టర్ పిసిరెడ్డి; సభావేదిక పై భవనదాత ఏనుగ సీతారామరెడ్డి, ఎన్ఆర్, గవర్నర్ చెన్నారెడ్డి, పిసిరెడ్డి, ఆర్.ఎ. రమణి, శంకర నేత్రాలయాధినేత వి. మోహన రావు వున్న చిత్రం.

# నెల్లూరు చుట్టుపట్ల
## విమర్శకుడు

### జనార్ధన రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి 10 తేది ఉదయం మద్రాసు వస్తున్నారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల రెడ్డి జన సంక్షేమ సంఘం సమావేశం ప్రారంభించి ప్రసంగిస్తారు. సాయంత్రం నాయుడు; 11 తేది ఉదయం వెంకటగిరి నియోజక వర్గానికి చెందిన కోట, బాలాయపల్లి మండల గ్రామాలలో రచ్చబండ సమావేశాలు నిర్వహిస్తారు. రాత్రికి నాయుడులో మకాం; 12 తేది ఉదయం మద్రాసు మీదుగా హైదరాబాదు.

### పి. జనార్ధన రెడ్డి

పౌర సరఫరాల మంత్రి శ్రీ పి. జనార్ధన రెడ్డి 7 తేది నెల్లూరు వచ్చారు. తడ, సూళ్లూరుపేటల్లోని చెక్ పోస్టులు సందర్శించారు. తిరుపతి తీర్థయాత్ర అసలు కార్యక్రమం - దారి ఖర్చెం లెక్కకు దార్లో వున్న ఈ రెండింటినీ చూశారు.

### మబ్బు తప్ప వాన లేదు

చిత్రకార్తె పెట్టబోతున్నా చినుకు వానలేదు. రెండు రోజుల నుంచి మబ్బు మాత్రం దట్టంగా పట్టి వుంది. కరలూరు దగ్గర వాయుగుండం ప్రభావం అది. జిల్లాలో అక్కడక్కడా వానలు కురుస్తున్నాయి. అయితే అర పదును కూడా వుండటం లేదు. ఏ చెరువుకూ నిండా నీరు వచ్చినట్లు వార్తలు వినబడటం లేదు. ఇటు మెట్ట, అటు మాగాణి సేద్యాలు రెండూ అస్తవ్యస్తంగా వున్నాయి. త్రాగునీటి కొరత అట్లానే వుంది. ఇది అక్టోబరు నెల కాబట్టి ఏ తుఫానో వచ్చి నీటి కరువు తీర్చాల్సిందే!

### పెంచలయ్య పై దిన పత్రిక వ్యాఖ్య

అల్ల మంత్రి శ్రీ పసల పెంచలయ్య పై ఒక దిన పత్రిక చేసిన వ్యాఖ్య ఆయన్ను తీవ్రంగా బాధించినట్లుంది. "పెంచలయ్య దగ్గరకు వెళ్లడానికి ఎమ్మెల్యేలు నామోషీగా భావిస్తున్నారు" అని వ్రాసిందా పత్రిక. అంటే పరోక్షంగా కుల ప్రస్తావన తేవడమన్నమాట. ఎవరికైనా బాధ కల్గించే విషయమే కదా ఇది?

విలేఖరులు వ్యాఖ్యలు చేసేటప్పుడు కొంచం సంయమనం పాటించడం అవసరం కాదా?

### ఎస్ పి బదిలీ

ఎస్పి శ్రీ టి. కృష్ణ ప్రసాద్ బదిలీ అంశా చర్చలోనే వుంది. ఒక వర్గం ఎమ్మెల్యేలు పట్టుదలగా వున్నారు. కడప నుంచి శ్రీ రమణ కుమార్‌ను అక్కడ వేయాలన్న నిర్ణయం కూడా జరిగిందట. కాని ఉత్తర్వు పడిన తర్వాత ఫైలు ఆగిపోయింది. కృష్ణ ప్రసాద్ గారు మాత్రం తన మానాన తాను పని చేసుకొంటూ పోతున్నారు.

ఢిల్లీ నుంచి పత్తిడి వచ్చినా బదిలీ ఆగి పోవడానికి "జనార్ధ నాస్త్రం" ఏదైనా ప్రయోగించారా?

### గద్దర్ ప్రదర్శన

1 తేది టౌన్‌హాల్ ఆడిటోరియంలో సారా వుద్యమ సమన్వయ సంఘీభావ కమిటీ జన నాట్యమండలి, కళాకారుడు గద్దర్ ప్రదర్శన ఏర్పాటు చేసింది. విప్లవ కవి, గాయకుడు వంగపండు ప్రసాద రావు బృందం కూడా పాల్గొన్న ఈ ప్రదర్శన జనాన్ని అంతగా ప్రభావితం చేయలేక పోయింది. గద్దర్ గాత్రంలో తేజం, అడుగులో చైతన్యం తగ్గి నట్లు కన్పించాయి. సారా వుద్యమం గూర్చిన పాటల కన్నా పాత విప్లవ గీతాలే ఎక్కువగా ఆలపించారు. పాటల్లో అన్ని రాజకీయ పార్టీలనూ తూర్పార పట్టాడు. గద్దర్‌ను చూసేందుకు జనం విరగబడ్డారు. స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య గారికి అంత ఓపిక ఎక్కడి నుంచి వచ్చిందో కాని చివరి వరకు వేచి వుండి అన్నిపాటలూ విన్నారు. పాటలూ

### చినుకు వానకే రోత పట్టి పోయింది!

పట్టుమని పది చినుకుల వాన పడలేదు - నెల్లూరు టౌన్ గబ్బు పట్టి పోయింది. రోడ్లన్నీ ఛండాలంగా, చిదర చిదరగా తయారైనాయి. వీధులు చిమ్మిన పాపాన పోక పోవడంతో రోడ్ల ప్రక్క పేరుక పోయిన దుమ్ము-వానకు తడిసి, బురదగా మారి, రోడ్లను పాడు చేసేసింది. నడవాలంటనే భయంగా వుంది. ప్రక్కన ఏ సైకిల్ పోయినా వంటి పై ఎర్రటి బురద జల్లు!

గ్రాండ్ ట్రంక్ రోడ్‌లో కల్వర్ట్‌ల రిపేరు ఇప్పుడే పెట్టుకున్నారు. ఎండలు కాసినంత సేపూ ఎక్కడ నిద్ర పోతుండినారో మరి! కస్తూరి దేవి నుండి టిటిడి లోపల ఐదు చోట్ల రోడ్డు సగం త్రవ్వి పారేశారు. ఆ మట్టి జారి మిగిలిన రోడ్డు పై చేరి వాహనాల కూరుక పోతున్నాయి. అప్పటికీ లారీలు, బస్సులను పొదలకూరు రోడ్డుకు మళ్లించడానికి పోలీసులు శతథా ప్రయత్నిస్తున్నారు. కాని - ఎన్ని బస్సులను ఆపుతారు; ఎంత సేపని ఆపుతారు? వారికీ విసుగు పుట్టి పోతున్నది. వేల సంఖ్యలో వాహనాలు తిరిగే రోడ్డులో ఇటువంటి పనులు ఏ ఎండా కాలంలోనో పెట్టుకోవాలి కాని చిత్రకార్తెలో టెంకాయ కొట్టి గుంటలు చేస్తే ట్రాఫిక్ ఏమి కాను?

### భూకంప బాధితులకు నెల్లూరు విరాళాలు

మహారాష్ట్ర భూకంప బాధితులకు నెల్లూరు సంపన్నులు పలువురు ఉదారంగా విరాళాలు ప్రకటిస్తున్నారు. తొలి బోణి మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి గారిది– 15 వేలు ప్రకటించారు. అతి పెద్ద మొత్తం సహజంగానే మాగుంట వారిది. శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు 5 లక్షల రూపాయల చెక్కును తమిళనాడు ముఖ్యమంత్రి జయలలితకు అందజేశారు. రత్నం కోచింగ్ సెంటర్



అధినేత, కుడి చేత్తో చేసే దానం ఎడమ చేతికి తెలియనంత గుట్టుగా, గుప్తంగా వ్యవహరించే వదాన్యుడు శ్రీ కె. రత్నం భూకంపం వార్త వచ్చిన రోజే ఎవరూ అడగకుండా, తనంతట తానుగా లక్ష రూపాయల చెక్కును మహారాష్ట్ర ముఖ్యమంత్రికి పంపారు. భారత పౌరుడిగా తన వంతు కర్తవ్యం నెరవేర్చా నంటున్నారాయన. ఆయన్ను

కొరవ 7 పేజీలో




కె. శ్రీనివాసులు రెడ్డి, B.Tech

జననం: 3.12.1960 మరణం: 30.9.93

## ఉత్తరక్రియలు

అందరిచే మంచి వాడని పేరు తెచ్చుకుని, చదవు సంధ్య విజ్ఞానం సముపార్జించుకొని అభివృద్ధి చెందే చిన్న వయస్సులో మా ఇంటి వెలుగు

**కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, B.Tech.,**

30.9.93 తేది గురువారం ఆకస్మికంగా పరమపదించినారు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

14.10.93 తేది గురువారం నెల్లూరు జర్నలిస్ట్ కాలనీలో మా స్వగృహాము న జరుగను.

దశరధరామరెడ్డి, రాజేశ్వరమ్మ – తల్లిదండ్రులు

ఝాన్సీలక్ష్మి – భార్య

శరత్‌చంద్ర, శ్రీనివాస చంద్ర - కుమారులు

డాక్టర్ దేవసేన, డా. నాగేశ్వరరెడ్డి- అక్కా, బావ

లలిత, శివకుమార్‌రెడ్డి - చెల్లెలు, బావ

లక్ష్మి నారాయణ రెడ్డి, పద్మ - సోదరుడు, మరదలు



# శరన్నవరాత్రోత్సవ ఆహ్వానం

# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం

దర్గామిట్ట - నెల్లూరు - 524 004. ఫోన్: 22016

## 16.10.1993 తేది నుండి 24.10.1993

శ్లో. అంబా శాశ్వత ఆగమాది వినుతా ఆర్యామహాదేవతా
యా బ్రహ్మాది పిపీలికాంత జననీ యావై జగన్మోహిని
యా పంచ ప్రణవాది రేఫజననీ యాచిత్కళామాలిని
సాపాయాత్ పరదేవతా భగవతీ శ్రీరాజరాజేశ్వరి

ఆర్యా!
సింహపురి దర్గామిట్టలో వేంచేసియుండు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు శరన్నవరాత్రోత్సవములు శ్రీ శ్రీముఖ నామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ ప్రతిపత్ 16.10.93 తేది శనివారం మొదలు 24.10.93 తేది ఆదివారం వరకు జరుగును. ప్రతిదినము ఉదయము 8.00 గంటల నుండి 12.00 గంటల వరకు విశేష నవావరణ, అష్టోత్తర, సహస్ర నామపూజలు జరుగును. కావున భక్తులు, ఉభయకర్తలెల్లరు పాల్గొని కార్యక్రమములు జయప్రదము చేసి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి కరుణా కటాక్షములకు పాత్రులగుదురని ప్రార్థించు చున్నాము.

## ఉత్సవ కార్యక్రమములు

| తేది | వారము | తిథి | అలంకారము | ఉభయకర్తలు |
|---|---|---|---|---|
| 16.10.93 | శనివారము | పాడ్యమి | ''కలశస్థాపన'' | |
| | | | ఉ. 10.54 నుండి 11.08 గంటలకు | దేవస్థానము |
| | | | ధనుఃలగ్నమున | |
| | | | చండీ అలంకారము | శ్రీ ఆర్. వెంకటేశ్వర రావు గారు |
| 17.10.93 | ఆదివారము | విదియ | భవాని అలంకారము | శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి గారు, M.P. |
| | | | | శ్రీ మాగుంట సుధాకర్ రెడ్డి గారు, |
| | | | | శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు, |
| 18.10.93 | సోమవారము | తదియ | ఉ. గాయత్రి అలంకారము | శ్రీ అనపల్లి అశోక్ కుమార్ రెడ్డి గారు, కోవూరు |
| | | చతుర్థి | సా. అన్నపూర్ణ అలంకారము | శ్రీ దేవిరెడ్డి శైలజమ్మ గారు, మద్రాసు |
| 19.10.93 | మంగళ వారము | పంచమి | గజలక్ష్మి అలంకారము | శ్రీ ఏ. ఓబుల్ రెడ్డి గారు |
| | | | | మేనేజింగ్ డైరెక్టర్, ఇంటర్నేషనల్ లిమిటెడ్ (ఎక్స్పో), నెల్లూరు -4. |
| 20.10.93 | బుధవారము | షష్ఠి | సరస్వతి అలంకారము | శ్రీ బి. మధుసూదన రెడ్డి గారు |
| | | | | శ్రీమతి బి. రజని గారు, అమెరికా |
| 21.10.93 | గురువారము | సప్తమి | కాళిక అలంకారము | శ్రీ చెన్నారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి గారు, |
| | | | | ఇండికేర్ మెడికల్స్, నెల్లూరు -4. |
| 22.10.93 | శుక్రవారము | అష్టమి | దుర్గా అలంకారము | శ్రీ ఆర్. వెంకట్రామయ్య నాయుడు గారు, నెల్లూరు -4. |
| 23.10.93 | శనివారము | నవమి | మహిషాసుర మర్దిని సువాసిని పూజ | శ్రీమతి ఆనం అమ్మణ్ణమ్మ గారు, నెల్లూరు -4. |
| 24.10.93 | ఆదివారము | దశమి | శ్రీ రాజరాజేశ్వరి అలంకారము | |
| | | | శమీపూజ, పారువేట, గ్రామోత్సవము | శ్రీ జక్కా కోదండరామిరెడ్డి గారు, M.L.A., నెల్లూరు -3. |

**25.10.93 తేది సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు దేవస్థానం వారిచే ''అన్నదానము''**

## ప్రత్యేక కార్యక్రమములు

| తేది | వారము | సమయం | కార్యక్రమం | ఆర్థిక సహాయము అందజేసిన వారు |
|---|---|---|---|---|
| 16.10.93 | శనివారం | రాత్రి 7 గంటల నుండి | గానకోకిల, రేడియో కళాకారులు కుమారి ఉమా వాదరి | శ్రీ ఆర్. వెంకటేశ్వర రావు గారు, పోస్టల్ కాలనీ, నెల్లూరు -4. |
| | | | భాగవతారిణి (విజయవాడ) గారిచే ''హరికథ'' కాలక్షేపము. | |
| 17.10.93 | ఆదివారం | రాత్రి 7 గంటల నుండి | సినీ నటి కుమారి అపర్ణ (సుందరకాండ) ఫేం & | శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి గారు, M.P., |
| | | | పార్టీ (బెంగళూరు) వారిచే ''భరతనాట్య'' ప్రదర్శన. | శ్రీ మాగుంట సుధాకర్ రెడ్డి గారు |
| | | | | శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు |
| 18.10.93 | సోమవారం | రాత్రి 7 గంటల నుండి | కలైమామణి భరతనాట్య ప్రపూర్ణ కె.జె. సరస & పార్టీ (మద్రాసు) | |
| | | | వారిచే ''భరతనాట్య'' ప్రదర్శన. | శ్రీ అనపల్లి అశోకకుమార్ రెడ్డి గారు, కోవూరు |
| 19.10.93 | మంగళవారం | రాత్రి 7 గంటల నుండి | సినీ గాయకురాలు శ్రీమతి వాణీజయరాం & పార్టీ ( మద్రాసు) వారిచే పాటకచ్చేరి | శ్రీ ఏ. ఓబులరెడ్డి గారు, మేనేజింగ్ డైరెక్టర్ (ఎక్స్పో), నెల్లూరు -4. |
| 20.10.93 | బుధవారం | రాత్రి 7 గంటల నుండి | శ్రీమతి నాగవల్లి నాగరాజ్ & పార్టీ (బెంగుళూరు) వారిచే | |
| | | | (ఆలిండియా రేడియో బృందం వారి సహకారముతో) భక్తిరస లలిత సంగీతం | దేవస్థానం |
| | | రాత్రి 9 గంటల నుండి | యం.ఆర్. విజయకుమార్ ట్రూపు(నెల్లూరు) వారిచే శ్రీ ''రామాంజనేయ యుద్ధం'' | శ్రీ చెన్నారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, |
| | | | అను పౌరాణిక ప్రదర్శన. | ఇండికేర్ మెడికల్స్, నెల్లూరు. |
| 21.10.93 | గురువారం | రాత్రి 7 గంటల నుండి | ధ్వన్యనుకరణ సామ్రాట్ శ్రీ యం.ఆర్. ప్రసాద్ ( గుంటూరు), వారిచే ''మిమిక్రీ'' | దేవస్థానం |
| 22.10.93 | శుక్రవారం | రాత్రి 7 గంటల నుండి | డా. వెంపటి చినసత్యం గారు & పార్టీ (మద్రాసు) వారిచే ''శ్రీకృష్ణ పారిజాతము'' | శ్రీ ఆర్. వెంకట్రామయ్య నాయుడు గారు, నెల్లూరు. |
| | | | అను నృత్య నాటిక ప్రదర్శన. | |
| 23.10.93 | శనివారం | రాత్రి 7 గంటల నుండి | సార్క్ దేశాలలో మ్యాజిక్ షోలు ప్రదర్శించి అవార్డులు పొందిన మెజీషియన్ | |
| | | | శ్రీ టైగర్ శర్మ (తిరుపతి) వారిచే మ్యాజికల్ &మ్యానరిజమ్స్ ప్రదర్శన. | దేవస్థానం |
| 24.10.93 | ఆదివారం | రాత్రి 7 గంటల నుండి | ప్రముఖ రేడియో విద్వాంసులు శ్రీ మల్లాది సూరిబాబు గారి బృందం (విజయవాడ) | |
| | | | వారిచే శాస్త్రీయ సంగీతం - లలిత సంగీతం అండ్ గజల్స్ | శ్రీ జక్కా కోదండరామిరెడ్డి గారు, M.L.A., నెల్లూరు. |

గమనిక: దేవస్థానము వారిచే గ్రామోత్సవము నందు శ్రీ పాలంకి రాఘ & పార్టీ తెనాలి వారిచే ప్రత్యేక బ్యాండ్ కచేరి మరియు శ్రీ యస్. వెలుకురుగన్ & పార్టీ రాయవేలూరు (తమిళనాడు) వారిచే ''నయాండిమేళం-గరగాలు'' ఆంధ్ర ప్రజా నాట్యమండలి (అప్పంపాడు) వారిచే తప్పెట మేళం.

కోడూరు వెంకట రాఘవ రెడ్డి, ... పసుపులేటి మాధవయ్య, ... బాలారత్ నరేంద్ర ప్రసాద్, ...
శ్రీమతి ఉగ్గుమూడి వసుంధరమ్మ, ... శ్రీమతి ఏటుకూరు భాగ్యలక్ష్మి, ...

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,